## బీఆర్ఎస్‌కు హమాలీ సంఘం మద్దతు



బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న హమాలీ సంఘం నాయకులు

దుబ్బాక, నవంబర్ 19: దుబ్బాక పట్టణంలోని హమాలీ సంఘం నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. ఆదివారం దుబ్బాకలోని హమాలీ సంఘం వద్ద బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి సమక్షంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు.

## హోమ్ పోలింగ్‌ను పరిశీలించిన అధికారులు

దుబ్బాక, నవంబర్ 19: నియోజకవర్గంలో ఆదివారం హోమ్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. హోమ్ పోలింగ్ ప్రక్రియను దుబ్బాక ఎన్నికల సాధారణ పరిశీలకుడు మన్మోహన్‌ప్రసాద్, దుబ్బాక రిటర్నింగ్ అధికారి గరీమాఅగర్వాల్ పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో హోమ్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఏఆర్వోలు జాగ్రత్తగా హోమ్ పోలింగ్ కొనసాగించారని తెలిపారు.

## దుబ్బాకలో ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం



పద్మనాభునిపల్లిలో ఓటరును అభ్యర్థిస్తున్న సర్పంచ్ పరశురాములు

దుబ్బాక, నవంబర్ 19: దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి, తిమ్మాపూర్, ఆకారం, చీకోడ్, రఘోత్తంపల్లి, శిలాజీనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ఓటర్లను కలుస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరించారు. దుబ్బాక మండలం పద్మనాభునిపల్లిలో సర్పంచ్ కండ్లకోయ పరశురాములు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కేసీఆర్ సర్కారులో గ్రామాభివృద్ధితో పాటు ఒక్కో కుటుంబంలో లబ్ధి పొందిన వివరాలను సర్పంచ్ వివరించారు. బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ అందించి పద్మనాభునిపల్లి సత్తా చాటుకుందామని గ్రామస్తులకు సర్పంచ్ విన్నవించారు. గత ఉప ఎన్నికలో మాయమాటలతో మోసగించిన బీజేపీ రఘునందన్‌రావుకు ఈ ఎన్నికలో డిపాజిట్ కూడా రాదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి తుక్కాపూర్ కాంగ్రెస్ నేతలు



బీఆర్ఎస్‌లో చేరుతున్న చెరుకు బాల్‌రెడ్డి

తొగుట, నవంబరు 19: కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి స్వగ్రామం తుక్కాపూర్‌లో కాంగ్రెస్ గ్రామ మాజీ అధ్యక్షుడు చెరుకు బాల్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్‌ను వీడి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చెరుకు లక్ష్మారెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

# స్వగ్రామానికి వచ్చిన ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

- మూడు వారాల చికిత్స అనంతరం ఇంటికి..
- చూసేందుకు తరలివచ్చిన బీఆర్ఎస్ నేతలు

దుబ్బాక, నవంబర్ 19: బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై గత నెల 30 ఓ దుండగుడి కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తెలిసిందే. ప్రభాకర్‌రెడ్డికి సకాలంలో మెరుగైన వైద్యం అందటంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో 18 రోజులుగా చికిత్స పొంది 2 రోజుల క్రితం డిశ్చార్జి అయి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉన్నారు. ఆదివారం సాయంత్రం ప్రభాకర్‌రెడ్డి తమ స్వగ్రామమైన పోతారం చేరుకున్నారు. ఆయన వచ్చిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పరామర్శించేందుకు తరలివచ్చారు. ఆయనను చూసేందుకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.



ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ధర్మాజీపేటకు చెందిన బీజేపీ నాయకులు

### బీఆర్ఎస్‌లోకి బీజేపీ నాయకులు

దుబ్బాక మండలం పోతారం గ్రామానికి ఎంపీ ప్రభాకర్ రెడ్డి వచ్చిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చారు. ఆదివారం రాత్రి తొగుట మండలంలోని తుక్కాపూర్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు చెరుకు బాల్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అతడితో పాటు కాన్గల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు నరేశ్ గులాబీ కండువా కప్పుకున్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేటకు చెందిన 30 మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# బీఆర్ఎస్‌తోనే మైనార్టీలకు న్యాయం

దుబ్బాక, నవంబర్ 19: బీఆర్ఎస్‌తోనే మైనార్టీలకు సముచిత న్యాయం దక్కిందని, ఈ ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని దుబ్బాక మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఖలీల్ అన్నారు. ఆదివారం దుబ్బాకలో మైనార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో ఖలీల్ మాట్లాడుతూ.. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ముస్లీంలమంతా బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారన్నారు. సోమవారం దుబ్బాక రెడ్డి సంఘంలో ముస్లింలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ పేద పిల్లల కోసం మైనార్టీ గురుకులాలు, ఆడ బిడ్డల పెండ్లికి షాదీ ముబారక్ , ఆసరా పింఛన్‌లో పాటు ప్రతి రంజాన్, క్రిస్మస్ పండుగలకు బీఆర్ఎస్ ప్రభుత్వం తోఫా అందించి ఆత్మబంధువుగా మారిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మోరీలో వేసినట్లేనని అన్నారు. దుబ్బాకలో బీజేపీ, కాంగ్రెస్‌లకు డిపాజిట్ కూడా దక్కదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మైనార్టీలు మోసపోవద్దన్నారు. ఈ ఎన్నికల్లో మైనార్టీలంతా బీఆర్ఎస్‌కు మద్దతుగా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తామని తెలిపారు. కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మైనార్టీ నాయకులు రంజాన్ మియా, షాదుల్, సలీం, మోహినోద్దిన్, నవాబ్, చాంద్ పాష తదితరులున్నారు.



దుబ్బాకలో మాట్లాడుతున్న మసీద్ కమిటీ అధ్యక్షుడు ఖలీల్, పక్కన మైనార్టీ నాయకులు

# కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



దుబ్బాకలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనిత, బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక, తదితరులు

దుబ్బాక, నవంబర్ 19: సీఎం కేసీఆర్‌తోనే అందరికీ న్యాయం జరుగుతుందని, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకున్నాయని బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాకలో ఎక్కడ చూసినా బీఆర్ఎస్, కారు గుర్తుకే మా ఓటని అంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకూ చేరాయన్నారు. దుబ్బాకలో అత్యధికంగా ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్రూంలతో పాటు కల్యాణలక్ష్మి పథకాలు అందుకున్నారని తెలిపారు. దుబ్బాక ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకరన్న భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్ కూడా దక్కదని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవుని లలిత, కల్పన, నాయకులు కొట్టే రాధ, అనురాధ, రాజిరెడ్డి, పండు ఉన్నారు.

## దుబ్బాకలో గులాబీ జెండా ఎగరాలి



ఎల్కల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాయపోల్, నవంబర్ 19: దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ములుగు జడ్పీటీసీ, ఎల్కల్ ఇన్‌చార్జి అర్జున్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య, సర్పంచ్ శ్యామలకుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ అందాయన్నారు. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు మంచి అవకాశం లభించిదని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి గ్రామ సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. గత ఉప ఎన్నికలో ఎల్కల్ గ్రామస్తులు కారు గుర్తుకు ఓటు వేసి అధిక్యం ఇచ్చారని గుర్తుచేశారు.మంచి మనిషి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లును వేడుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పనులు కావని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేని చెప్పారు. పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు అధరించాలని కోరారు.

## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

దుబ్బాక, నవంబర్ 19: సిద్దిపేటలో ఆదివారం మంత్రి హరీశ్ రావు సమక్షంలో దుబ్బాకకు చెందిన పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 10, 11 వార్డులకు చెందిన బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జి అవదూత బాలరాజు, నాయకులు అవదూత చంద్రం, మున్సిపల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి వడ్ల భరత్‌చారి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, బీఆర్ఎస్ దుబ్బాక పట్టణ అధ్యక్షుడు పల్లె వంశీగౌడ్, నాయకులు భూపేశ్, ఆస రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దుబ్బాక బీజేపీ నాయకులు